



# రంగుల అన్వేషణలో ప్రతిభా ప్రదర్శన

**పటాన్ చెరు, డిసెంబర్ 19 (సిరి న్యూస్):** గీతం యూనివర్సిటీ హైదరాబాద్ లోని లలిత కళల విభాగం ఆధ్వర్యంలో రంగు అధ్యయన కోర్సు ఫలితాలను ప్రదర్శించే ప్రదర్శనను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఇందులో రంగు సిద్ధాంతం, దాని వ్యక్తీకరణ వినియోగాల యొక్క లోతైన విశ్లేషణను ప్రతిబింబించేలా విద్యార్థులు కళాకృతులను ప్రదర్శించారు. రంగుల ప్రాథమిక అంశాలు, రంగు ప్రణాళిక, దృశ్య సంభాషణలో వాటి పాత్ర యొక్క సమగ్ర అధ్యయనం ద్వారా అభివృద్ధి చేసిన వాటిని ప్రదర్శించారు. పాఠ్యాంశాలలో భాగంగా, విద్యార్థు లు లియోనార్డో డా విన్సీ, పాబ్లో పికాసో, విన్సెంట్ వాన్ గోహ్, సాల్వడార్ డాలీ, రాజా రవివర్మ, జామిని రాయ్ వంటి ప్రముఖ కళాకారులచే ప్రేరణ పొందిన మాస్టర్ కలర్ స్కీములను విశ్లేషించి సాధన చేశారు. ఈ కోర్సు చరిత్ర పూర్వం నుంచి వర్తమాన కాలం వరకు కళాత్మక సంప్రదాయాలను ప్రతిబింబించడమే గాక, భారతీయ, పాశ్చాత్య కళా ధోరణులను కలిగి ఉంది. ఇవన్నీ రంగుల వినియోగం పై విస్తృత చారిత్రక, సమకాలీన దృక్పథాన్ని విద్యార్థులకు అందించాయి. లలిత కళల విభాగం ఆచార్యుడు డాక్టర్ ఆదిశేషయ్య సాడే మార్గదర్శనంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారం





భించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ శామ్యూల్ థరూర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, కోర్సు సమన్వయకర్త డాక్టర్ లలిత సింధూరి తదితరులు విద్యార్థుల సృజనాత్మకత, కళాకృతులలో ప్రదర్శించిన విద్యాపరమైన నైపుణ్యాలను అభినందించారు. రంగును శక్తివంతమైన దృశ్య భాషగా విద్యార్థులు అర్థం చేసుకున్నందుకు, నిర్మాణాత్మక కళా విద్య యొక్క ప్రభావానికి ఈ ప్రదర్శన నిదర్శనంగా నిలిచింది.



# ఉపాధి పనులు అద్భుతం

- ఇలానే కొనసాగించండి...

**ఎన్ఐఆర్డీ అధికారుల కితాబు**

**మనోహరాబాద్, డిసెంబర్ 19. సిరి న్యూస్) :** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన అభివృద్ధి పనులు అద్భుతంగా ఉన్నాయని ఎన్ ఐ ఆర్ డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆకాంక్ష, షేక్ ఆలీఫ్ లు కితాబునిచ్చారు. శుక్రవారం మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామాన్ని ఆ గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ తో కలిసి ఎన్ఐ ఆర్ డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆకాంక్ష శుక్లా, షేక్ ఆరిఫ్ తో పాటు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన 26 మంది ఇంజనీర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వారి బృందం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులైన పల్లె ప్రకృతి వనం, నర్సరీలు, సెగ్రికేషన్ షెడ్డు, కూరగాయల తోటలు, క్యాటిల్ షెడ్డు, నీటి తొట్టెలు, ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో ఏ ఏ పనులు చేపట్టారో ఈజీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నరు. కూలీలకు ఇచ్చే జాబ్ కార్డులో క్యూఆర్ కోడ్ సిస్టం చాలా బాగుందని ప్రశంసించారు. ఇలానే పనులు చేపట్టి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ కు వారు సూచించారు. వీరి వెంట గ్రామ ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్, హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో ఆదినారాయణ, ఈసీ లక్ష్మీనారాయణ, టి ఏ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



# నదీ వారసత్వంపై అధ్యయనం




## మూసీనది, హైదరాబాద్ పరిణామ క్రమంపై గీతంలో ప్రదర్శన

**పటాన్ చెరు, డిసెంబర్ 19, (సిరి న్యూస్) :** హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం కోసం 'మూసీ నది, హైదరాబాదు పరిణామం'పై శుక్రవారం హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. దక్కన్ ఆర్కైవ్స్ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) దీనిని నిర్వహించింది. చారిత్రక పత్రాలు, ఛాయాచిత్రాలు, మ్యాపులు, దృష్టాంతాల తో సహా అరుదైన ఆర్కైవల్ మెటీరియల్లను ఆలోచనాత్మకంగా సేకరించి, ప్రదర్శించారు. ఈ ప్రదర్శన సందర్శకులకు మూసీ నదితో హైదరాబాదు యొక్క దీర్ఘకాలిక, సంక్లిష్టమైన సంబంధం యొక్క ఆకర్షణీయమైన కథనాన్ని అందించాయి. దృశ్య, పాఠ్య రికార్డుల ద్వారా, 20 వ శతాబ్దం ప్రారంభంలో వినాశకర మైన వరదల నుంచి జలాశయాల అభివృద్ధి, హైదరాబాదు యొక్క మౌలిక సదుపాయాలు, ల్యాండ్ స్కేపు (ప్రకృతి దృశ్యాన్ని) పునర్నిర్మించిన పట్టణ ప్రణాళికల వరకు, నగరం యొక్క పరివర్తనను ఈ ప్రదర్శనలో చూపారు. పర్యావరణ సవాళ్లు పౌర ప్రతిస్పందనల ను, దీర్ఘకాలిక పట్టణ పరిణామాన్ని ఎలా ప్రభావితం చేశాయో ఈ ప్రదర్శనలో ప్రముఖంగా చూపారు. పర్యావరణ స్థితిస్థాపకత, పట్టణాభివృద్ధి, చారిత్రక జ్ఞాపకాలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత వంటి కీలక అంశాలను ఈ కార్యక్రమం నొక్కి చెప్పింది. చరిత్రకారులు, ఆర్కైవిస్టులు, పరిశోధకులు, విద్యార్థులను ఒకచోట చేర్చి హైదరాబాదు నదీ వారసత్వాన్ని విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడానికి తోడ్పడింది. ఈ ప్రదర్శనకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, చరిత్ర ఔత్సాహికులు హాజరయ్యారు. నగరం యొక్క గతాన్ని అర్థం చేసుకోవడానికి, హైదరాబాదు గుర్తింపును రూపొందించడంలో మూసీ నది యొక్క శాశ్వత ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి తోడ్పడినట్టు వారు అభిప్రాయపడ్డారు.





